కారు ప్రచార జోరు

- జనంతో మమేకమవుతున్న శ్రేణులు
- బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

బండ్లగూడ, నవంబర్ 3: బీఆర్ఎస్ పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని మేయర్ మహేందర్ గౌడ్ తెలిపారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కార్పొరేటర్లు శ్రీలతాసురేశ్‌గౌడ్, పద్మావతి పాపయ్య యాదవ్, పలువురు మహిళలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు ప్రస్తుతం మ్యానిఫెస్టోలో ఉన్న అంశాలను కూడా ప్రజలకు తెలుపుతున్నామన్నారు. ప్రజల నుంచి బీఆర్ఎస్ పార్టీకి పెద్ద ఎత్తున ఆదరణ లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చంద్రశేఖర్, శ్రీనాథ్‌రెడ్డి, అస్లాంబిన్ అబ్దుల్లా, సాగర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రాందాస్, సురేశ్‌గౌడ్, మల్లేశ్ యాదవ్, పాపయ్య యాదవ్, గోపాల్ ముదిరాజ్, రజాక్ రాజు, షామిలేటు రాజు తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడలో ఇంటింటి ప్రచారం చేస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్, కార్పొరేటర్ శ్రీలతాసురేశ్‌గౌడ్

అభివృద్ధి.. సంక్షేమాన్ని గెలిపించాలి

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 3: కాంగ్రెస్, బీజేపీ మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని, అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు టి.ప్రేమ్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని గణేశ్‌నగర్, ఉడ్డెం గడ్డ, కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి సీఎం కేసిఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి మరోసారి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాము గౌడ్, రాము యాదవ్, రాఘవేందర్ యాదవ్, జైపాల్, వెంకటేశ్, గట్టయ్య, జీవన్‌గౌడ్, బుచ్చయ్య గుప్తా, సంతోష్ రెడ్డి, ఎల్లప్ప, డీవీ కుమర్, బండారి యాదగిరి, విజయ్ కుమార్, వజ్రమ్మ, పుష్పమ్మ, స్వప్నగౌడ్, అర్జున్, రాజు, జి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మణికొండ మున్సిపాలిటీలో ప్రచార యాత్ర..

మణికొండ, నవంబర్ 3: బీఆర్ఎస్ చేపడుతున్న ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బీఆర్ఎస్‌కే తమ పూర్తి మద్దతు తెలుపుతున్నారని బీఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి.శ్రీరాములు వెల్లడించారు. మూడోరోజు మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. శుక్రవారం మణికొండ ఆర్‌కే సర్కిల్ నుంచి ప్రారంభమై కాలినడకన ప్రచార యాత్రలో భాగంగా కేపీఆర్ కాలనీ, మణికొండ గార్డెన్స్, సెక్రటేరియట్ కాలనీ తదితర ప్రాంతాల్లో గడపగడపకూ తిరుగుతూ బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల మద్దతు బీఆర్ఎస్ పార్టీకే ఉందన్నారు. ప్రచారానికి ఎక్కడికి వెళ్లిన ప్రజలు తమ పూర్తి మద్దతు తెలుపుతున్నారని.. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాలే ఆయనను నాలుగోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీ సమాక్య అధ్యక్షుడు సీతారాందూశిపాల, బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రావణ్‌కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజల పూర్తి మద్దతు బీఆర్ఎస్‌కే..

అత్తాపూర్, నవంబర్ 3: ప్రజల పూర్తి మద్దతు బీఆర్ఎస్‌కే ఉందని స్పష్టమవుతుందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, చిన్న, సురేశ్‌రెడ్డి, అమరేందర్ వెల్లడించారు. అత్తాపూర్ డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారంలో భాగంగా శుక్రవారం అపార్ట్‌మెంట్ వాసులతో సమావేశాలను ఏర్పాటు చేశారు. అత్తాపూర్, హైదర్‌గూడ, పాండురంగానగర్ తదితర ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్‌లలో ఉంటున్న అసోసియేషన్ సభ్యులతో సమీక్షా సమావేశాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అసోసియేషన్ సభ్యులకు వివరించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. తమతమ ప్రాంతాల్లో మరింత అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ప్రజలకు వివరించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్‌ను భారీ మెజార్టీగో గెలిపించాలని కోరారు. అపార్ట్‌మెంట్‌ల అసోసియేషన్ సభ్యులు తమ పూర్తి మద్దతు బీఆర్ఎస్‌కు ఉంటుందని హామీ ఇచ్చారని తెలిపారు.

మైలార్‌దేవ్‌పల్లిలో బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరుతున్న బీఆర్ఎస్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు టి.ప్రేమ్‌గౌడ్ తదితరులు

మణికొండలో.. ప్రచారం చేస్తున్న మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి.శ్రీరాములు తదితరులు

దుకాణాల యజమానులకు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కరపత్రాలను పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రాజేంద్రనగర్ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద భద్రతా చర్యలు చేపట్టిన పోలీసులు.. చిత్రంలో శంషాబాద్ డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి, అధికారులు

మొదటిరోజు నామినేషన్లు నిల్

- ఆర్వో కార్యాలయం చుట్టూ మూడంచెల భద్రత చర్యలు
- పౌరులంతా సహకరించాలన్న డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి

మణికొండ, నవంబర్ 3: శాసనసభ సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత శుక్రవారం నుంచి నామినేషన్ల స్వీకరణ కొనసాగుతున్న విషయం తెలిసిందే. కాగా రాజేంద్రనగర్ నియోజకవర్గ నుంచి మొదటిరోజు ఒక్క నామినేషన్ కూడా దరఖాస్తు కాలేదని రిటర్నింగ్ అధికారి మల్లయ్య వెల్లడించారు. 30 దరఖాస్తు ఫారాలను మాత్రమే ఆయా పార్టీల అభ్యర్థుల అనుచర వర్గాలు వచ్చి తీసుకున్నారని తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులు నేటి నుంచి(శనివారం) నామినేషన్లు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఇదిలావుండగా రిటర్నింగ్ కార్యాలయం చుట్టూ మూడంచెల భద్రతా చర్యలను పోలీసులు శుక్రవారం నుంచి తీసుకుంటున్నారు. సెక్షన్ 144ను అమలు చేస్తూ ఎక్కడా నలుగురికి మించి గుమిగూడినా చట్టపరమైన చర్యలకు బాధ్యులౌతారని శంషాబాద్ డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్రతి పౌరుడు పోలీసులకు సహకరించాలని సూచించారు. రిటర్నింగ్ అధికారి వద్దకు కేవలం నామినేషన్ వేసే అభ్యర్థి, అతని సహాయకుడి మాత్రమే అనుమతిస్తామని, మూడు గంటల తర్వాత మాత్రమే ఆర్వో వద్దకు జర్నలిస్టులను అనుమతిస్తామని తెలిపారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలంతా సహకరించాలని డీసీపీ విజ్ఞప్తిచేశారు.

విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం

నార్సింగిలోని విద్యుత్ డివిజనల్ ఇంజినీరింగ్ అధికారి కార్యాలయంలో వినియోగదారుల దినోత్సవంలో సమస్యలపై చర్చిస్తున్న అధికారులు

మణికొండ, నవంబర్ 3: విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు శక్తివంచనలేకుండా పనిచేస్తున్నామని సైబర్ సిటీ సర్కిల్ ఎస్ఏఓ ఎంపీ రవికుమార్ తెలిపారు. వినియోగదారుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం నార్సింగిలోని విద్యుత్ శాఖ డివిజనల్ కార్యాలయంలో వినియోగదారులతో అధికారులు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వినియోగదారులను నుంచి *10* ఫిర్యాదులను అందుకుని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. ఎల్లప్పుడూ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి విద్యుత్‌శాఖ సిబ్బంది శక్తివంచనలేకుండా పనిచేస్తున్నారని రవికుమార్ అన్నారు. సకాలంలో విద్యుత్ బకాయిలను చెల్లిస్తూ సంస్థ అభ్యున్నతి కోసం వినియోగదారులు సైతం సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజినీర్ ఎం.శివశంకర్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ రాజు, ఇంజినీర్ మానస రాణి తదితరులు పాల్గొన్నారు.

మద్యం.. బెల్లం స్వాధీనం

మహేశ్వరం, నవంబర్ 3: సారాయి తయారీకి వినియోగించే మద్యం, బెల్లాన్ని మహేశ్వరం ఎక్సైజ్ శాఖ పోలీసులు దాడులు జరిపి స్వాధీనం చేసుకున్నారు. మహేశ్వరం ఎక్సైజ్ సీఐ వీణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మహేశ్వరంలోని పలు అనుమానిత ప్రాంతాల్లో దాడులు చేయగా సూమారు *15* లీటర్ల మద్యం, *1800* లీటర్ల బెల్లం, *900* లీటర్ల కల్లును ధ్వసం చేసినట్లు తెలిపారు. సంబంధిత వ్యక్తులపై కేసులను నమోదు చేశారు. ఎక్కడైన మద్యం నిల్వలపై సమాచారం ఉంటే మహేశ్వరం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని అన్నారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.417 of 2022

Between

KOUKUNTLA SRI BHAVANI CHITS (P) LTD., BR. JADCHERLA through Manager & Authorised signatory Sri N. Praveen Kumar S/o Badraiah N, aged 38 years, R/o Jadcherla Vg. & Mdl.
...DISPUTANT/ CLAIMANT

AND

1) Dasari Maria Anala Kumari W/o Surya Rao, aged 68 years, Occ: Business,

To

NOTICE

3) Sameer Kumar Agarwal S/o Mukul Kumar Agarwal, aged 32 years, Occ: Doctor, R/o Flat No.203, Gangakaveri Apartments, Rajendranagar (Chhaoni), Hyderabad town.
4) Junaid Warsi S/o Cholam Thayyab Warsi, aged 38 years, Occ: Doctor, R/o Flat No. 39 of h6, Huda road, Kalkatta town of West Bengal State 700 017, at present Flat No.203, Gangakaveri Apartments, Rajendranagar (Chhaoni), Hyderabad town.
5) Saumya Agarwal W/o Sameer Agarwal, aged 30 years, Occ: Doctor, Flat No.203 of Gangakaveri Apartments, Rajnagar, Katol road of Nagpur town, Maharashtra State 440016, at present Flat No.203, Gangakaveri Apartments, Rajendranagar (Chhaoni), Hyderabad town.

Opponents No.3 to 5

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **21-11-2023** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

"By the order of the Arbitrator"
Mahabubnagar

S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415